
విద్యార్థులతో ఉపాధ్యాయులు

## బడికి రాని పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

మంగపేట, అక్టోబర్ 29 : మండలంలోని రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రావుల భాస్కరరావు, సీనియర్ ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌లు ఇటీవల దీర్ఘకాలికంగా పాఠశాలకు గైర్హాజరవుతున్న రాజుపేట, రమణక్కపేట, బెస్తగూడెం గ్రామాల్లోని పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. కౌన్సెలింగ్ అనంతరం తల్లిదండ్రులు సోమవారం నుంచి తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.


ఆత్మీయ వీడ్కోలులో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి అప్పయ్య

## అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి గొప్పది

### డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య

గోవిందరావుపేట, అక్టోబర్ 29 : అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి ఎంతో గొప్పదని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అన్నారు. గోవిందరావుపేటలోని పీహెచ్‌సీలోని వైద్యాధికారిగా పనిచేస్తున్న అజ్మీరా సుకుమార్ ఉన్నత చదువుల కోసం వెళ్తున్న క్రమంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. వైద్యాధికారి పోరిక చంద్రకాంత్ అధ్యక్షత వహించగా అప్పయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుకుమార్ గత కొన్నేళ్లుగా గోవిందరావుపేట పీహెచ్‌సీలో వైద్యాధికారిగా పనిచేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించారని తెలిపారు. ఆయన నేడు ఉన్నత చదువుల కోసం వెళ్లడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సదానందంతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.


రోడ్డు మరమ్మతు పనులు చేయిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జగ్గన్నగూడెం రోడ్డుకు మరమ్మతు

ములుగురూరల్, అక్టోబర్ 29 : ములుగు మండలంలోని జగ్గన్నగూడెం వద్ద వరదలకు కొట్టుకుపోయిన రోడ్డుకు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మరమ్మతులు చేయించారు. రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రవాణాపరంగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సతీశ్‌రెడ్డి మట్టి పోసి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. రోడ్డు మరమ్మతులు చేపట్టిన సతీశ్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మస్రగాని వినయ్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అప్పాజి ఐలయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, వెల్పూరి సత్యనారాయణ, మోహన్, చిట్టిబాబు, లియాకత్ అలీ, అంకూస్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహన తనిఖీలు

వాజేడు, అక్టోబర్ 29 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాజేడులో పోలీసులు అప్రమత్తమయ్యారు. మండలంలోని దూలపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాయబాట్ల జాతీయ రహదారిపై ఆదివారం వాజేడు ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి, అనుమతి పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.


గోవిందరావుపేటలో మాట్లాడుతున్న సాంబారి సమ్మారావు


ఏటూరునాగారం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# నాగజ్యోతికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

- గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలి
- బీఆర్ఎస్ మండల నాయకుడు సాంబారి సమ్మారావు

గోవిందరావుపేట, అక్టోబర్ 29 : ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు తమ ఆడబిడ్డగా ఆశీర్వదిస్తున్నారని బీఆర్ఎస్ మండల నాయకుడు సాంబారి సమ్మారావు తెలిపారు. ఆదివారం గోవిందరావుపేటలో ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సమ్మారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి నాగజ్యోతిని గెలిపించుకునే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరించి నాగజ్యోతి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా నాగజ్యోతికి మహిళలు బ్రహ్మరథం పడుతూ బిడ్డ నిన్ను గెలిపిస్తామంటూ హామీ ఇస్తున్నారని తెలిపారు. మండలం నుంచి నాగజ్యోతికి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. సమావేశంలో జడ్పీఫ్లోర్‌లీడర్ తుమ్మల హరిబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూరపనేని సాయిబాబు, కోఆప్షన్ సభ్యుడు బాబర్‌తోపాటు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

### మానసపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఏటూరునాగారం, అక్టోబర్ 29 : మండల కేంద్రంలోని మానసపల్లిలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని మండలశాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, ఎంపీటీసీ కోట నర్సింహులు, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, కూనూరు మహేశ్, సర్పంచ్ రామ్మూర్తి, కర్ర రవీందర్, తూరం పద్మ, వావిలాల రాంబాబు, కాళ్ల రామకృష్ణ, కాకులమర్రి భాస్కర్, ముంజ రాజేందర్, గుర్రం కనకయ్య పాల్గొన్నారు.

## నాగజ్యోతిని ఆదరించాలి


ములుగురూరల్, అక్టోబర్ 29 : బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు ఆదరించి రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సఫాయివాడ, బెస్తవాడ, శాలవాడలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో మినీ పోస్టర్లను అందించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మొద్దన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని, నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు దొడ్డిపల్లి రఘుపతి, గరిగె రఘు, గజ్జి నగేశ్, ఎనమల్ల అరుణ్, కొడెపాక మహేందర్, దార మధు, కనకం లింగమూర్తి, రాజు, శ్రీనివాస్, మహిళా నాయకురాలు ఈశ్వరి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

- ఇందుకు సీ-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారి ఇలా త్రిపాఠి

ములుగుటౌన్, అక్టోబర్ 29 : సీ–విజిల్ యాప్ ద్వారా ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారి ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం లాంటి ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలను సీ–విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫొటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్‌లోడ్ చేసే సమయం లో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిక్‌గా లోకేషన్ నమోదు అవుతుందని తెలిపారు. సభలు, సమావేశా ల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసినా, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీ లు నిర్వహించినా ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫొటోలు, వీడియోలు సీ–విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. యువత సీ–విజిల్ యాప్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘనలను తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు. 24 గంటలు కలెక్టరేట్‌లో సీ–విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను గోప్యంగా ఉంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాల్సిన అంశాలు

## నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఆర్అండ్‌బీ సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

కన్నాయిగూడెం, అక్టోబర్ 29 : ములు గు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాల ని రాష్ట్ర ఆర్అండ్‌బీ సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, నాంతేబాద్ మదనయ్య, ఆలం రాంబాబు, మఠం వెంకటేశ్, పూజరి కిశోర్, యూత్ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.


కుటుంబ సమేతంగా పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

## మల్లూరు దేవస్థానంలో అదనపు కలెక్టర్ పూజలు

### ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు

మంగపేట, అక్టోబర్ 29 : మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ఆదివారం ములుగు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన అదనపు కలెక్టర్‌కు అర్చక బృందం సంప్రదాయ స్వాగతం పలికారు. అనంతరం అర్చన చేసి, స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు ఇచ్చారు. ఆర్ఐ కుమారస్వామి, అర్చకులు రాఘవాచార్యులు, రాజశేఖర్‌శర్మ, పవన్‌కుమారాచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, సుధీర్ పాల్గొన్నారు.